# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :89 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 29-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## రాజస్థాన్ మరోసారి భయంకరమైన వేడి

ఫలోడి,రాజస్థాన్ మరోసారి భయంకరమైన వేడికి చిక్కుకుంది. మౌంట్ అబూ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరాయి. మౌంట్ అబూలో గరిష్ట ఉష్ణోగ్రత 34.8 డిగ్రీలు కాగా, రాజస్థాన్‌లోని మిగిలిన ప్రాంతాల్లో మండుతున్న వేడి తన ప్రతాపాన్ని కొనసాగిస్తోంది. రాజస్థాన్‌లో సాధారణంగా పగలు వేడిగానూ, రాత్రులు చల్లగానూ ఉంటాయి.. కానీ ఈసారి రాత్రులు కూడా వేడిగా ఉంటాయి. రాత్రిపూట కూడా వేడిగాలులు వీస్తున్నాయి. ఈ విపరీతమైన వేడిలో ఫలోడి ఉష్ణోగ్రత 50 డిగ్రీలకు చేరుకుంది. త్వరలో ఇక్కడి ఉష్ణోగ్రతలు 2016 రికార్డును బద్దలు కొట్టవచ్చని అంచనా వేస్తున్నారు. 2016లో ఫలోడిలో 51 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 2016లో ఫలోడిలో అత్యధికంగా 51 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ డైరెక్టర్ రాధేశ్యామ్ శర్మ తెలిపారు. ఈ ఏడాది కూడా రాష్ట్రంలోనే అత్యధికంగా ఇక్కడ ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా గత నాలుగు రోజులుగా పలుమార్లు 50 డిగ్రీలకు చేరుకుంది. రాజస్థాన్‌లోని ఇతర నగరాల్లో కూడా పెరుగుతున్న ఉష్ణోగ్రత ఆందోళన కలిగించే అంశం.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు



హైదరాబాద్,మే28: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాల యాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడిక్కడ పాల్గొనాలని సూచించారు.

## విపక్షాలవి గాలి మాటలు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,విపక్షాల నుంచి గత 24 సంవత్సరాలుగా తనపై వస్తోన్న దుర్భాషలు వింటూనే ఉన్నానని.. చివరకు ఆ గాలి మాటలను పట్టించుకోవడం లేదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇప్పటివరకు 101 సార్లు విపక్షాలు తనను దుర్భాషలాడాయని పార్లమెంట్ సభ్యుడొకరు లెక్కించి చెప్పారన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకపోయినా ఆ ప్రతిపక్ష నేతల ప్రవర్తన అలాగే ఉంటుందని దుయ్యబ ట్టారు. నిరాశలో ఉన్నవారికి దూషించడం ఒక స్వభావంగా మారిపోయిందని మండిపడ్డారు.చివరి దశపోలింగ్ ముందు మీడియాతో మాట్లాడుతూ, తమను అణచివేసేందుకు కేంద్రం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ వస్తోన్న విమర్శలపై స్పందిస్తూ, . ”అందుకు నిదర్శనం ఏంటని చెత్తను విసిరే వ్యక్తిని అడగండి. నేను ఆ చెత్తను ఎరువుగా మార్చి, ఈ దేశం కోసం మంచి ఉ త్పత్తులను అందిస్తాను. పదేళ్లపాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో కేవలం రూ.34 లక్షలనే స్వాధీనం చేసుకున్నారు. కానీ గత 10 ఏళ్ల కాలంలో రూ.2,200కోట్లను ఈడీ సీజ్ చేసింది. దేశానికి అన్నికోట్ల రూపాయాలను వెనక్కి తెచ్చిన వ్యక్తిని గౌరవించాలి.. నిందించకూడదు. ఆ డబ్బును దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడిన తర్వాత అరుస్తుంటాడు. మా ప్రభుత్వం అవినీతిని ఏమాత్రం ఉపేక్షించదు” అని స్పష్టం చేశారు.

### కేజ్రీవాల్ కు చురకలు

ఎవరు జైలుకు వెళ్లాలో మోదీ నిర్ణయిస్తారని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ..”ఇలాంటి వ్యక్తులు ఈ దేశ రాజ్యాంగం, చట్టంపై



అవగాహన పెంచుకోవాలి. నేను ఎవరికి ఏమీ చెప్పనవసరం లేదు” అని చురకలు అంటించారు.

### తృణమూల్ ది హత్యా రాజకీయాలే

అలాగే పశ్చిమ బెంగాల్‌లో పార్టీ ప్రదర్శన గురించి ప్రస్తావించారు. ”బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అస్తిత్వం కోసం పోరాడుతోంది. ఈసారి మేం అక్కడ మంచి పనితీరు ప్రదర్శిస్తాం. అక్కడ హత్యలు, దాడులు సర్వసాధారణంగా మారాయి. ఎన్నికల ముందు భాజపా కార్యకర్తలను జైళ్లలో బంధిస్తున్నారు. ఇన్ని అకృత్యాల మధ్య.. ప్రజలు ధైర్యంగా బయటకు వచ్చి ఓటేస్తున్నారు’ అని అన్నారు.

## బీజేపీకి 400 సీట్ల అంచనాపై రేవంత్ లెక్కలు విన్నారా?

హైదరాబాద్,ఏడు దశల్లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఇప్పటికే ఐదు దశలు పూర్తి కావటం.. చివరి రెండు దశలకు సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఇదిలా ఉంటే.. తాజా ఎన్నికల్లో 400 సీట్లు ఖాయంగా తమకు వస్తాయని కమలనాథులు నమ్మకంగా చెబుతుంటే.. ఇండియా కూటమి మాత్రం అందుకు భిన్నంగా మాట్లాడుతున్నారు. అంతేకాదు.. తమ గెలుపు ఖాయమన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ లోపు ఎవరి అంచనాలు వారు చెప్పేస్తున్నారు. గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సీఎం నుంచి సామాన్యుడు వరకు ఎవరూ మినహాయింపు కాదు.సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అనుకున్నట్లుగా 400 సీట్లు ఎట్టి పరిస్థితుల్లో రావని వాదించే ప్రముఖుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరు. బీజేపీకి 400 సీట్లు రావాలంటే పాకిస్థాన్ లో వెళ్లి పోటీ చేయాలంటూ ఆయన చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు ఇప్పటికే జాతీయ స్థాయిలో పేలింది. ఇదే మాటను పలువురు బీజేపీకి పంచ్ వేసేందుకు వాడటం తెలిసిందే. సోమవారం కేరళకు వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అక్కడో పుస్తకావిష్కరణ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ మీదా.. బీజేపీ అధినాయకత్వంపై తనదైన శైలిలో చురకలు వేశారు.సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు బీజేపీ వచ్చే ఛాన్సు లేదన్న ఆయన.. అందుకు తగ్గట్లు తన వాదనను అంకెల రూపంలో వెల్లడించటం ఆసక్తికరంగా మారింది. బీజేపీకి 400 సీట్లు వచ్చే ఛాన్సు లేదన్న రేవంత్ లెక్కను ఆయన మాటల్లోనే చదివితే.. “లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి దక్షిణాది రాష్ట్రాలు వందకుపైగా సీట్లు ఇవ్వనున్నాయి. దక్షిణాదిలో మొత్తం 121 సీట్లు ఉంటే.. కేరళ, తమిళనాడుల్లో బీజేపీకి చోటే లేదు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఆ పార్టీకి వచ్చే సీట్లు 20 కంటే తక్కువే. గత ఎన్నికల్లో బీజేపీకి గుజరాత్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లలో మొత్తం సీట్లు వచ్చాయి. ఈసారి ఆయా రాష్ట్రాల్లో సగం సీట్లు కూడా రావు. మరి, ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో 400 సీట్లు ఇంకెక్కడి నుంచి వస్తాయి?” అంటూ తన లెక్కను చెప్పుకొచ్చారు.బీజేపీ నేతలు కోరుకున్నట్లు 400 సీట్లు కావాలంటే పాకిస్థాన్ ఎన్నికల్లోనూ పోటీ చేయాల్సిందే అంటూ తన మార్క్ సెటైర్ ను మరోసారి సంధించారు. సయ్యద్ సాదిక్ అలీ షిహాబ్ తంగల్ రాసిన ‘స్నేహ సదస్సు’ పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం కేరళలోని




కొజికోడ్‌లో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ బీజేపీపై విరుచుకుపడ్డారు.ఈసారి ఎన్నికల్లో మతతత్వ శక్తులు 400 సీట్లు అడిగేది రాజ్యాంగాన్ని మార్చి.. రిజర్వేషన్లను రద్దు చేసేందుకే అన్న రేవంత్.. “అందరమూ కలిసి మతతత్వ శక్తులను ఓడించి.. రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత తీసుకోవాలి. మతతత్వ శక్తులను కేరళ ప్రజలు వారి రాష్ట్రంలోకి అనుమతించరు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారితో కలిసి ఈ వేదిక పంచుకుంటున్నందుకు గర్వపడుతున్నాను” అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయించేందుకు తాను ఎంతగానో ప్రయత్నించానని, కానీ, కేరళ తన కుటుంబమని, తాను ఈసారీ వయనాడ్ నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారంటూ ఆసక్తికర అంశాన్ని వెల్లడించారు. గడిచిన పదేళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్న మోడీ.. దేశంలోని కొంత మందికి వ్యతిరేకంగా మాట్లాడడం దేశానికి మంచిది కాదంటూ తప్పుబట్టారు. మతతత్వ శక్తులను చొప్పించేందుకు బీజేపీ ఎంత ప్రయత్నించినా వారికి ఒక్క ఇంచు కూడా జాగా ఇవ్వని కేరళ సమాజం.. హిందుస్థాన్‌కు రోల్ మోడల్ అని వ్యాఖ్యానించారు. కేరళ నుంచి దేశం నేర్చుకోవాల్సింది చాలానే ఉందన్న ఆయన.. కేరళ మోడల్ పాలిటిక్స్ దేశానికి చాలా అవసరమని వ్యాఖ్యానించారు. మొత్తానికి కమలనాథులకు కౌంటర్లు ఇచ్చేందుకు తనకు లభించిన అవకాశాన్ని నూటికి నూరు శాతం సీఎం రేవంత్ వినియోగించుకున్నారని చెప్పక తప్పదు.

## మహారాష్ట్రలో సీట్ల పంచాయితీ.. శివసేన- బీజేపీ- ఎన్సీపీల మధ్య లొల్లి



ముంబై: 2024 లోక్‌సభ ఎన్నికల చివరి దశకు ఇంకా ఓటింగ్ జరగాల్సి ఉంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మహారాష్ట్రలో ఎన్డీయే కూటమిలోని పార్టీల మధ్య అంతర్గత పోరు కొనసాగుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ ని ఎన్సీపీ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 80 నుంచి 90 సీట్లను మీకు అందించడానికి డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర 80- 90 స్థానాల్లో పోటీ చేస్తామనే శరతుతోనే అజిత్ పవార్ వర్గం బీజేపీ, శివసేనలతో పొత్తు పెట్టుకుందని ఎన్సీపీ నేత ఛగన్ భుజ్‌బల్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో మాకు చాలా తక్కువ సీట్లు (బారామతి, షిరూర్, రాయగడ, ధరాశివ్) మాత్రమే ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.కాగా, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నస్ మాట్లాడుతూ.. మహారాష్ట్రలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని చెప్పారు. ఎక్కువ సీట్లు మనకే వస్తాయని చెప్పారు. అయితే, సీట్ల పంపకాల ఫార్ములాపై మూడు పార్టీల నేతల సమావేశంలోనే తుది నిర్ణయం తీసుకుంటామని కూడా చెప్పారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అత్యధికంగా 29 స్థానాల్లో పోటీ చేస్తుంది.. అలాగే, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎక్కువ స్థానాలు మనకే వస్తాయని ఫడ్నవీస్ పేర్కొన్నారు.అలాగే, సీఎం ఏక్‌నాథ్ షిండే అనుమతిని శివసేన లోక్‌సభ ఎన్నికలలో 15 స్థానాల్లో పోటీ చేస్తుంది.. అలాగే, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 50 నుంచి 60 సీట్లలో పోటీ చేస్తామన్నారు. కేవలం 50 సీట్లు వస్తే ఎన్ని గెలుస్తామని సీఎం షిండే అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లు గెలుచుకోగా.. ఎన్సీపీ 54 సీట్లు గెలుచుకుంది. అలాగే, అజిత్ పవార్ కూడా లోక్‌సభ ఎన్నికల అసెంబ్లీపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇక, ఈ ఎన్నికల్లో చాలా సంతోషంగా ఉండొద్దు.. ఓడిపోతే బాధపడవద్దని ఇటీవల కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల సభకు ఒక్కరు సన్నద్ధం కావాలి.

## ఉచితాలు తప్పు.. హామీలు ఒప్పు: మేనిఫెస్టోలపై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇస్తున్న మేనిఫెస్టోల గురించి.. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతున్న విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా ఉచిత హామీలు ఇస్తూ.. ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు దాదాపు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతీయ పార్టీలూ ప్రయత్నిస్తున్నారు. వీటిలో దేనికి మినహాయింపు లేదు. అయితే.. ఈ గాటలో ఇప్పుడు కీలక జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడా చేరిపోయింది. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే.. ఏటా పేదలకు రూ.లక్ష ఉచితంగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని తాజా సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మేనిఫెస్టోలనూ చేర్చింది. ఇక, ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. ఏపీలో కూటమి పార్టీలు కూడా ఉచిత ప్రయాణం కల్పిస్తామని తాజా ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. అయితే.. ఉచిత హామీల విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో ఫైరైంది. ఉచిత హామీలు ఎలా ఇస్తారని నిలదీసింది. అన్ని పార్టీల అభిప్రాయాలు చెప్పాలని గత ఏడాది ఆదేశించింది. దీనిపై తీర్పు ఇంకా ఇవ్వాల్సి ఉంది. అంటే ఒక రకంగా ఉచితాలు తప్పనే సుప్రీంకోర్టు అభిప్రాయపడుతోంది. అయితే.. ఇంతలోనే మేనిఫెస్టోల వ్యవహారం తెరమీదికి వచ్చింది. ఇవే తాజాగా కర్ణాటకకు చెందిన చామరాజనగర్ నియోజకవర్గంలో ఓడిపోయిన అభ్యర్థి.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఇది అవినీతి కిందకే వస్తుందని.. మేనిఫెస్టోలను ప్రకటించకుండా చూడాలని.. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని కూడా శశాంక జె శ్రీధర సుప్రీం కోర్టును



కోరారు. దీనిపై సుదీర్ఘ విచారణ చేసిన కోర్టు.. తాజాగా తీర్పు వెలువరించింది. మేనిఫెస్టోలను తప్పుపట్టేందుకు ఏమీలేదని తెలిపింది. అంతేకాదు.. ఇవి అవినీతి కిందకి రాబోవని చెప్పడం గమనార్హం.అవినీతి అంటే.. నేరుగా ఆశించి తీసుకోవడం.మేనిఫెస్టోల్లో పేర్కొనేవి హామీలు మాత్రమే. అవి నిర్దేశిత పంథాలో చేయాలని ఏమీ లేదు. అవకాశం వీలును బట్టి ఇచ్చే హామీలకు.. అవినీతికి చాలా తేడా ఉంది. మేనిఫెస్టోలు ఇవ్వడం తప్పుకాదు- అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో శశాంక జె శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టి వేసింది. అయితే.. ఉచితాలు లేని మేనిఫె స్టోలు దాదాపు లేనేలేవు. అయితే.. ఉచితాలు తప్పుపడుతున్న కోర్టు.. మేనిఫెస్టోలను అవినీతి కాదని తేల్చి చెప్పడం విశేషం.

## కేజ్రీవాల్ బెయిల్ పెంపు పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీం



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ ను పొడిగించాలంటూ వేసిన పిటిషన్‌ను అత్యున్నత ధర్మాసనం తోసిపుచ్చింది. అత్యవసరంగా విచారించాలని కేజ్రీవాల్ వేసి బెయిల్ పిటిషన్ పై చీఫ్ బెంచ్ న్యాయమూర్తి న్యాయమూర్తి దత్తా విచారించూ%ౌ% అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ మరి కొద్ది రోజుల్లో ముగిసిపోనుంది. అయితే, సిఎం కేజ్రీవాల్ తరపున కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వైద్యుల సలహా నిర్బంధంలో ఉన్న సమయంలో ఆయన అకస్మాత్తుగా ఏడు కిలోల బరువు తగ్గడంతోపాటు ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలను గుర్తించారు. పఈటి-సిటి స్కాన్‌తో సహా అనేక వైద్య పరీక్షలు చేయవలసి ఉంటుంది.. దీనికి ఐదు-ఏడు రోజులు పట్టవచ్చు అని కేజ్రీవాల్ తన పిటిషన్‌లో ఉంది. వైద్య పరీక్షల దఅష్ట్యా తన మధ్యంతర బెయిల్‌ను వారం రోజుల పాటు పొడిగించాలని.. జూన్ 2న కాకుండా జూన్ 9 వరకు అనుమతించాలని కేజ్రీవాల్ సుప్రీం కోర్టును అభ్యర్థించారు. కానీ, లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఆయనకు సుప్రీం కోర్టు బెయిల్ ఇచ్చింది. కాగా, తన ఆరోగ్య పరిస్థితుల దఅష్ట్యా బెయిల్‌ను మరో వారం రోజుల పాటు పొడిగించాలని కేజ్రీవాల్ వేసిన ఆ పిటీషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. అయితే, ఢిల్లీలో జరిగిన మద్యం పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. కొద్ది రోజుల క్రితం, లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు మే 10 నుంచి జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ మంజూరైంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

ఖమ్మం,మే28: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు.

## గుర్మీత్ రామ్ రహీమ్,మరో నలుగురుని నిర్దోషులుగా ప్రకటించిన హైకోర్టు



హర్యానా: దేరా మేనేజర్ రంజిత్ సింగ్ హత్య కేసులో దేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్‌ను పంజాబ్,హర్యానా హైకోర్టు నిర్దోషిగా ప్రకటిం చింది. 2021లో, ప్రత్యేక సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కోర్టు సింగ్ కేసులో రామ్ రహీమ్,ఇతర నిందితులను దోషులుగా హత్య చేసినట్లు నిర్ధారిం చబడింది, వారికి జీవిత ఖైదు విధించబడింది.విచారణ అనంతరం రామ్ రహీమ్ తరపు న్యాయవాది మాట్లాడుతూ,“దేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను అతని మాజీ మేనేజర్ రంజిత్ సింగ్ హత్య కేసులో పంజాబ్ , హర్యానా హైకోర్టు నిర్దోషిగా విడుదల చేసింది” అన్నారు.పంచకులలోని సిబిఐ కోర్టు ఈ కేసులో రామ్ రహీమ్‌తో పాటు మరో నలుగురిని దోషులుగా నిర్ధారించారు, ఆ తర్వాత సెక్ట్ చీఫ్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో దేరా చీఫ్‌తో పాటు అవతార్ సింగ్, జస్బీర్ సింగ్, సబ్దిల్ సింగ్, క్రిషన్ లాల్ నిందితులుగా ఉన్నారు.

**సంపాదకీయం**

**బుధవారం 29-05-2024**

# రుజువులేవీ?!

రుజువులేవీ?!మనది అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమనీ, ప్రజాస్వామ్యానికి ఇదే తల్లి వంటిదని తాజాగా జీ-20 సదస్సులో మోడీ ఢంకా బజాయించి చెప్పారు. రుజువు చేసుకునే అవకాశం రానూ వచ్చింది. పోనూ పోతోంది. రాజులు, రాచరికాలు పోయిన తర్వాత ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించడం, పార్టీలను ఎన్నుకోవడం రివాజు. ఇదంతా హుళక్కి అని తేలిన తర్వాత మన దేశాన్ని ప్రజాస్వామ్యం అనగలమా?"గతంలో బూత్‌లు స్వాధీనం చేసుకుని ఓట్లు గుద్దుకునేవారు. ఇప్పుడు ఎన్నికల కమీషన్‌నే తన అధినంలోకి తెచ్చుకున్న మోడీ సర్కార్‌కు ఇక ఎదురేముంది?" అని ఒక పెద్దాయన చమత్కరించారు. నిలోత్పల్ బసు అన్నట్టు ఎన్నికల స్వామ్యమే ప్రజాస్వామ్యంగా పరిగణించబడుతుంది. దానికి ప్రధాన రిఫరీ ఎన్నికల కమీషన్ అధికారం వైపు ఈసీ వంగిపోతే?! ఎన్నికల నోటిఫికేషన్‌కు సరిగ్గా మూడ్రోజుల ముందు ఇద్దరు కమిషనర్లు నియమింపబడ్డారు. ఎన్నికల్లో ఏమి చెయ్యొచ్చో, ఏమి చేయకూడదో బరిగీసి చెప్పింది ముగ్గురు సభ్యుల ఎన్నికల కమీషన్. దాన్నే మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు (ఎమ్‌సిసి) అన్నారు. 'మో-షా'లు దాన్ని పచ్చిగా అతిక్రమిస్తున్నా ఈసీ చప్పుడు చేయదు. కేంద్రం చేతిలోని నిఘా వ్యవస్థలు ఇండియా కూటమి పార్టీలపై ఉక్కుపాదం మోపుతుంటే కిమ్మనదు. ఢిల్లీ ముఖ్యమంత్రిని ఈడీ జైల్లో పెట్టినా, ఏఐసీసీ అకౌంట్‌ను ఐటీ శాఖ స్తంభింపచేసినా, కేరళ త్రిసూర్‌లోని సీపీఐ(ఎం) అకౌంట్‌ను స్తంభింపచేసినా, ఇవన్నీ ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లోకొచ్చిన తర్వాత జరిపినా ఈసీకి ఏమీ పట్టదు.రెండవ దశ పోలింగ్ అయిపోయిన తర్వాత మొదలు పెట్టి తాజాగా ఏడవ దశ ముందు వరకు మోడీ ముస్లింలపై విద్వేషం వెళ్ళగక్కుతున్నా ఈసీకి 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా' అనే బాల మురళీ కృష్ణ పాటే దిక్కైంది. వరుసగా మొదటి, రెండో దశ పోలింగు ముగిసిన పదకొండు రోజులకు, నాలుగు రోజులకు ఓటింగ్ శాతం వివరాలను ఈసీ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. అది దుర్మార్గమని ఈ ఆధునిక యుగంలో 48 గంటల్లో పెట్టలేకపోవడమేమిటని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేశాయి.అసలు పోలింగ్ ముగిసిన వెంటనే ఎన్ని ఓట్లు పోలైనాయో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఫార్మ్ 17 సీని ప్రతి పార్టీ ఏజెంటుకీ ఇస్తారు. దాన్ని స్కాన్ చేసి ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడానికి అన్నేసి పట్టడమేంటని రిట్ పిటిషన్‌లో ఆ రెండు స్వచ్ఛంద సంస్థలూ వాదించాయి. ఆశ్చర్యకరంగా ఈసీని తాము న్యాయమూర్తి లేమని సుప్రీంకోర్టు చేతులెత్తేసింది. ఆ రోజు పత్రికల్లో వచ్చిన వార్తలకంటే 5-6 శాతం పెరిగింది ఆ తర్వాత ఈసీ ప్రకటించడం ఒక ఆందోళనకర అంశం.అన్ని ఎన్నికల కమీషన్ నిష్పాక్షికతనే ప్రశ్నించేవి. ప్రజాస్వామ్యానికే తల్లి అని చెప్పుకోవాలంటే రేపు (జూన్ 1న) జరగబోయే ఏడవ దశ పోలింగ్ 57 సీట్లుగాని, జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రక్రియగా సజావుగా జరగడం అవసరం. అసలీ ఏడు దశల పోలింగ్ మోడీ క్యాంపెయిన్‌కు వీలుగా ఏర్పాటైనట్టు అనేకమంది విజ్ఞులు చెప్తున్నారు. ఈసీ యొక్క 'విశ్వసనీయతను దెబ్బతీస్తున్నా య'ని కొన్ని రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం ఆరో పిస్తోంది. కానీ కీలకమైన ఒక విషయం. ఆర్టికల్ 324 ప్రకారం అలానే మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు ప్రకారం ఎన్నికలను సరిగా నిర్వహించేలా చూడటం ఎలక్షన్ కమిషన్‌దే కీలక బాధ్యత. విశ్వసనీయత రుజువు చేసుకోవాల్సింది కూడా ఈసీనే.మరో కీలకాంశం – ఉత్తరప్రదేశ్‌లో స్థానిక పోలీసులు అనేకమ ందికి, ముఖ్యంగా ముస్లింలకు.. వాళ్ళు ఎన్నికలకూ భంగం కలిగిస్తారనే 'రెడ్ కార్డ్'లు ఇచ్చారు. ఈ విషయం ఈసీకి తెలియదు. అసలు ఆ రెడ్ కార్డులకు సరైన రుజువులు కూడా లేవు. ఇండియా నాయకులు అనేక వివరాలు ఈసీ ముందు కూటమి పెడ్తే, ఆ విషయం తమకి తెలియదని అంగీకరించి చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేశారు. పైన లేవనెత్తిన అనేక విషయాల్లో ఈసీ తన పవిత్రతను రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అదే దానికి లిట్మస్ టెస్ట్.

# విభజనతో సాధించిందేమిటి ...?



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి తీసుకుంటే శూన్యమనే చెప్పాలి. రెండుగా విడిపోయిన రాష్ట్రాలపై ఆర్థిక భారం భారీగా పడింది. ఇరు రాష్ట్రాల్లో కొత్తంగా ఇద్దరేసి ఇసెంలు ఏర్పడడం మినహా ఒరిగేందేమీ లేదు. దీనికితోడు రెండు రాష్ట్రాల్లో అవినీతి విపరీతంగా పెరిగి ప్రజలకు భారంగా మారింది. తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేశారు. ఇకపోతే జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తి కావస్తున్నా ..కేంద్రం ఒక్కటంటే ఒక్క హామీని గట్టిగా నెరవేర్చలేదు. సరికదా లక్షల కోట్లు ఇచ్చామని లెక్కలు చెబుతోంది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రలను తమ రాజకీయ, ఆర్థిక వనరుగా ఇరు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు ఉపయోగించుకున్నారు. వారు మత్రమే ఆర్థికంగా బాగు పడ్డారు. ప్రజలు చితికి పోయారు. రాష్ట్రాలు ఆర్థికంగా చితికి పోయాయి. ఇదీ విభజన గురించి క్లుప్తంగా చెప్పుకుంటే వచ్చే..సమాధానం. ఇకపోతే రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇచ్చిన విభజన హామీలకు జూన్ 2తో గడువు తీరనుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం కానుంది. అక్కడ ఎపికి చెందిన భవనాలనూ తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలోనే సాధారణ పరిపాలనశాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి గడువు తీరనున్న తేదీ దగ్గరపడుతున్నా 9, 10 షెడ్యూలులోని ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎపి భవన్, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా తేల్చలేదు. కొన్ని భవనాలను కొలతలు తీసి, సరిహద్దులు నిర్ణయించినా పూర్తి కేటాయింపులు జరగలేదు. రాజధాని అంశాన్ని తేల్చకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు హైదరాబాద్, విజయవాడ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల కొన్ని కార్యాలయా లను కర్నూలులో ఏర్పాటు చేసినా ఆర్థికపరమైన అంశాలపై క్లారిటీ రాలేదు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండో తేదీతోనే విభజన చట్టాన్ని ముగించేస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందాకా ఆగుతారా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యుత్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా విభజన హామీల అంశాన్ని పూర్తి చేస్తారా? లేక కోర్టు కేసు తేలే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు ఎపికి చెందిన ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ నుండి అక్కడకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. మూడేళ్ల క్రితం దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఒకట్రెండు రోజుల్లో ఉద్యోగుల మార్పిడి ఒప్పందం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో అక్కడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీంతో ఆ అంశం పెండింగులో ఉంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్ల అంశం ఇంకా తేల్చలేదు. దీనిపై సిఎం జగన్ గానీ, గత సిఎం చంద్రబాబు గానీ పూర్తిగా తేల్చకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరించారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితోపాటు, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా పదేళ్లలో పరిష్కరించు కోవాల్సి ఉన్నా ఇరు రాష్ట్రాల సిఎంలు పక్కన పెట్టేశారు. లేనిపక్షంలో పరస్పర అంశాల వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోతుంది. ఇప్పుడు ఇదో పెద్ద సమస్యగా మారింది. పెండింగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది రంగాలకు సంబంధించిన అంశాలు ఇక నుండి కేంద్ర పర్యవేక్షణలోకి వెళ్లనున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్రానికి చెందిన ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల అడ్రస్ హైదరాబాద్‌గానే ఉంది. సాయంత్రం అక్కడకు వెళ్లడం, ఉదయం ఇక్కడకు రావడం పనిగా పెట్టుకున్నారు. వ్యాపార లావాదేవీలు, కంపెనీల అడ్రస్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. కుటుంబాలు, పిల్లల చదువులు అన్నీ దాంతోనే ముడిపడి ఉన్నాయి. అమరావతి నిర్మాణం జరిగివుంటే రాజధాని సమస్య తీరేది. ప్రజలకు కడా స్పష్టత వచ్చివుండేది. రాజధాని కూడా అభివృద్ధి జరిగితే ఉపధా, ఉద్యోగావకాశాలు వచ్చివుండేవి. కానీ అలా జరగలేదు. గత పదేళ్లుగా అమరావతిపై నాన్చవేత ధోరణితో కాలక్షేపం చేశారు. అమరావతి కాకుండా జగన్ తనహయాంలో మూడు రాజధానులు అంటూ కొత్త చర్చ తెచ్చారు. దీంతో అసలు రాజధాని అన్నది లేకుండా పోయింది. జూన్ రెండు లేదా కొత్త ప్రభుత్వం వచ్చి పార్లమెంటు చేసిన ఒప్పందం ప్రకారం నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పగించేస్తే ఇప్పుడు ఎపిలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల అడ్రస్‌లన్నీ వేరే రాష్ట్రంలోనే ఉండనున్నాయి. జూన్ రెండు తరువాత ఇదే కీలక అంశంగా ముందుకు రానుంది. ఇవన్నీ తీరని సమస్యలు అయితే..కేంద్రం ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదు. ఇరు రాష్ట్రాల సిఎంలను గుప్పిట్లో పెట్టుకుని మోడీ తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిం చారు. విబజన హామీలను తుంగలో తొక్కారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, ప్రత్యేకహోదా అన్ని మంటకలిశాయి. వాటిపై ఎక్కడా ప్రస్తావన లేదు. మొన్నటి ఎన్నికల్లో కూడా ఈ అంవాలను ప్రస్తావించలేకపోయారు. ఇలా కేంద్రం తీరుతో ఇరు తెలుగు రాష్ట్రాలు కూడా భారీ నష్టపోయాయి. ఇటు సిఎంలు, అటు ప్రధాని తీరు వల్ల రాజకీయ లక్ష్యం నెరవేరింది తప్ప..ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదు. ప్రాంతీయ పార్టీలను పెట్టుకున్న కెసిఆర్, జగన్ కుటుంబాలు బాగు పడ్డాయి.. వారిని నమ్ముకున్న నేతలు, అనుయాయులు బాగు పడ్డారు. కానీ రెండు రాష్ట్రాల ప్రజలు మాత్రం ఘోరంగా మోసపోయారు. విభజనతో ఏమి సాధించామో చెప్పుకోలేని వైఫల్యాలను మూటకట్టు కున్నాం.

# కూరలకు గాయాలు..50 దాటేసిన వెజిటబుల్స్



హైదరాబాద్,కూరగాయల ధరలు మండిపోతున్నాయి. రైతు బజార్లు, వారపు సంత, కూరగాయల మార్కెట్..ఎక్కడ చూసినా ధరల మోతే. సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది. మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి.. పెరిగిన ధరలతో సామాన్యులు తిప్పలు పడుతున్నారు..ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.20 నుంచి రూ.25 వరకు ధర పలుకుతుండగా వారాంతపు సంతల్లో కిలో రూ.60?80 పలుకుతున్నాయి. పచ్చిమిర్చి, చిక్కుడు సెంచరీ చేరువ అవుతుండగా.. బీన్స్ డబుల్ సెంచరీకి చేరువ అవుతుంది. నలుగురు ఉన్న కుటుంబంలో ఒక్కరోజు కూరగాయలకు కనీసం రూ.100పైనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని సామాన్యులు వాపోతున్నారు.మిగిలిన కూరగాయల్ని కేజీ 50పైనే ఉన్నాయి.. ధరలు పెరుగుదలకు దిగుబడి లేకపోవటమే కారణమంటున్నారు వ్యాపారులు..రీటైల్ మార్కెట్‌లో అయితే మరి అధిక ధరలకు అమ్ముతున్నారు వ్యాపారులు..దీంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. లంగాణలో కురిసిన అకాల వర్షాలు, మండుతున్న ఎండలు, తగ్గిన సాగువిస్తీర్ణంతో కూరగాయల ధరలు కొండెక్కాయి. క్కుడు కిలో ధర వంద రూపాయలకు చేరింది. బీన్స్ కిలో 150 రూపాయలకు పెరిగింది. కొన్ని కూరగాయల ధరలు సెంచరీ దాటాయి.హైదరాబాద్ నగరంలోని రైతుబజార్లు, వీక్లీ కూరగాయల సంతల్లో కూరగాయలు కొనడానికి వచ్చిన గృహిణులు ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు. కిలోల చొప్పున కూరగాయలు కొనే గృహిణలు పావుకిలో, అరకిలోతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది.తెలంగాణలో కురిసిన అకాల వర్షాలు, మండుతున్న ఎండలు, తగ్గిన సాగువిస్తీర్ణంతో కూరగాయల ధరలు కొండెక్కాయి. టమాటా ధరలు కిలో మార్కెట్ లో రూ.40లకు విక్రయిస్తుండగా షాపింగ్ మాల్స్ లో 50 రూపాయల ధర పలుకుతోంది. పచ్చిమిర్చి ధర కిలో 150 రూపాయలకు పెరిగింది. సాగునీటి కొరత వల్ల ఈ వేసవిలో పచ్చిమిర్చి దిగుబడి తగ్గింది. మార్కెట్ లోనూ కిలో పచ్చిమిర్చి 120రూపాయలకు విక్రయిస్తున్నారు. బీట్రూట్ కిలో ధర 43 రూపాయల నుంచి 59 రూపాయల దాకా పెరిగింది. ఆలుగడ్డ ధరలు కూడా 30 నుంచి 50 రూపాయల దాకా పెరిగిందిగతంలో చవకగా లభించిన క్యాప్సికం కిలో ధర 55 నుంచి 76 రూపాయలకు పెరిగింది. క్యాబేజీ కిలో ధర 30 నుంచి 54 రూపాయలకు, క్యాలీఫ్లవర్ 31 నుంచి 45 రూపాయలకు చేరింది. క్యారెట్ కిలో ధరల 41 నుంచి 68 రూపాయలకు పెరిగింది. కొబ్బరికాయల ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. 20 రూపాయలకు లభించే కొబ్బరికాయలు 41 రూపాయలకు పెరిగింది. మునక్కాయల ధర కూడా అనూహ్యంగా పెరిగింది. కొత్తిమీర, కరివేపాకు నుంచి గోంగూర, పాలకూర, తోటకూర, కోయ తోటకూర దాకా అన్ని ఆకు కూరల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. వంకాయ కిలో 33 రూపాయల నుంచి 50 రూపాయలకు చేరింది. బీరకాయలు, బెండకాయలు,పచ్చి బఠానా ఇలా ఒకటేమిటి అన్ని రకాల కూరగాయల ధరలు అనూహ్యంగా పెరిగాయి. 10రూపాయలకు లభించే నిమ్మకాయలకు ప్రస్తుతం 40 రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. దీంతో పలు కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. సిద్ధిపేట, తూప్రాన్, భువనగిరి, మేడ్చల్, శంషాబాద్ తదితర హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో కూరగాయలు పండించే వారు. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతినడంతో ఇతర దూర ప్రాంతాల నుంచి కూరగాయలను రవాణా చేసుకోవాల్సివస్తోంది. దీనివల్ల కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి కూరగాయలు మరో నెలరోజుల దాకా తక్కువగానే వస్తాయని కూరగాయల రైతు యాదయ్య చెప్పారు. తక్కువ కూరగాయలు రావడం వల్ల ధరలు అమాంతం పెంచక తప్పలేదని మరో రైతు భీం రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో మండుతున్న ఎండలతో కూరగాయల దిగుబడులు గణనీయంగా తగ్గాయి. దీంతో కూరగాయల కొరత ఏర్పడటంతో ధరలు ఆకాశన్నంటాయి. హైదరాబాద్ నగరంలో రైతుబజార్లతో పాటు వారాంతపు సంతల్లోనూ కూరగాయల ధరలు అనూహ్యంగా పెరగడంతో తాము కొనేటట్టు లేదు, తినేటట్టు లేదని తార్నాకకు చెందిన రాయగిరి రజిత అనే గృహిణి ఆవేదనగా 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. కూరగాయల ధరలు గణనీయంగా పెరగడంతో వంటిల్లు నిర్వహణ భారం పెరిగిందని మరో గృహిణి టి భవానీ చెప్పారు.ఈ వేసవి చివర తెలంగాణలోని హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి వచ్చే కూరగాయలు తగ్గాయని బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ అధికారి కె నర్సింహారెడ్డి చెప్పారు. అకాల వర్షాలు, ఎండలతో దిగుబడులు తగ్గడంతో కూరగాయలను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీ నుంచి ఆలుగడ్డలు, రాంచీ నుంచి బీన్సీస్, జైపూర్ నుంచి టమాట లారీలు వస్తున్నాయని, దూరాభారం నుంచి కూరగాయలు తెప్పించుకోవాల్సి రావడం వల్ల రవాణ ఖర్చుల భారం వల్ల ధరలు అమాంతం పెరిగాయని బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ కమిషన్ ఏజెంటు గుంటి అజయ్ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కర్ణాటకలోని బెల్గాం నుంచి సన్న మిర్చి తెప్పించుకోవడం వల్ల రవాణ చార్జీలు పెరిగాయని అజయ్ పేర్కొన్నారు. ప్రతీ ఏటా బీన్సీస్, చిక్కుడు కాయలు కర్ణాటక నుంచి వస్తుంటాయని, కానీ ఈ ఏడాది సాగునీటి సమస్య వల్ల అక్కడ పండక ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూరగాయల లారీలు తెప్పిస్తున్నామని అజయ్ వివరించారు.హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో గతంలో రైతులు విస్తారంగా కూరగాయలు పండించే వారని తెలంగాణ హార్టికల్చర్ శాఖ మాజీ డైరెక్టర్ ఎల్ వెంకట్రామిరెడ్డి చెప్పారు.ప్రస్తుతం హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో రియల్ భూమ్ పెరగడం వల్ల కూరగాయలు తోటలు వేసిన భూముల్లో భవనాలు వెలుస్తున్నాయని, దీనివల్ల తెలంగాణలో కూరగాయల సాగు గణనీయంగా తగ్గిందని వెంకట్రామిరెడ్డి చెప్పారు. కూరగాయల సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల కూరగాయలను ఉత్తరాది రాష్ట్రాల నుంచి తెప్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన వివరించారు.ఉత్పత్తి తగ్గిపోవడంతో కూరగాయల ధరలు ఉట్టెక్కాయి.ఇక ఇక ప్రస్తుతం అల్లం వెల్లుల్లి ధరలు కూడా మండిపోతున్నాయి. అల్లం ధర మార్కెట్లో బాగా పెరిగపోయింది. ఓపెన్ మార్కెట్లో ప్రస్తుతం అల్లం కేజి 250 నుంచి 300 రూపాయలు వరకు ఉంటుంది.. అలాగే రైతు బజార్లలో కొంటే 190 నుంచి 210 వరకు ఉంటుంది.

# రాష్ట్రంలో తొలిసారిగా పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్లు

హైదరాబాద్, దేశంలోని ఈ ప్రాంతాల్లో తొలిసారిగా ట్రాన్స్‌జెండర్లు నిర్వహిస్తున్న ఇంధన బంక్ త్వరలో జిల్లాలో ప్రారంభం కానుంది. రాజన్న-సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇంధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం 2019లో భాగంగా, గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు లింగమార్పిడి చేయించుకున్న వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నాయి. గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవకాశం కల్పించేందుకు, వివిధ స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి ఇప్పటికే కొంతమంది ట్రాన్స్‌జెండర్లకు వంద శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయబడ్డాయి. వారిలో కొందరు ఫోటో స్టూడియోలు , ఇతర యూనిట్లను స్థాపించగా, మరికొందరు టాక్సీ వాహనాలను కొనుగోలు చేశారు. సంప్రదాయ ఉపాధి యూనిట్ల నుంచి ఒక అడుగు ముందుకు వేసి ట్రాన్స్‌జెండర్లతో ఇంధన బంక్‌ను నిర్వహించాలనే ఆలోచనతో జిల్లా యంత్రాంగం ఈ ఏడాది జనవరిలో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫిబ్రవరిలో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఈ ప్రాజెక్టుపై చర్చించడమే కాకుండా ఇంధన కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం సిరిసిల్ల పట్టణ శివారులోని వీవింగ్ పార్కు సమీపంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న రెండో బైపాస్ రోడ్డులో 10 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (%×జాజూ%) ఇప్పటికే ఒక ఇంధన బంక్‌ను మంజూరు చేసింది, ఇది రూ.3 కోట్లతో స్థాపించబడుతుంది. ఇంధన కేంద్రం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇంధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న జిల్లా యంత్రాంగం ట్రాన్స్‌జెండర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించనుంది. 15 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యక్షంగా, మరో 10 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అధికారులు తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూజారి గౌతమి ఇటీవల ట్రాన్స్‌జెండర్ల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి పి.లక్ష్మీరాజ్యం తెలంగాణ టుడేతో మాట్లాడుతూ .. ట్రాన్స్‌జెండర్లకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఇంధన కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. పెద్ద ప్రాజెక్ట్ కావడంతో దాన్ని మెయింటెయిన్ చేయగలమా అనే సందిగ్ధంలో పడ్డారు ట్రాన్స్ జెండర్లు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పరిపాలన యంత్రాంగం కొద్దిరోజుల్లోనే శిక్షణ ఇవ్వనుంది. ఈ ప్రయోజనం కోసం, %ఔజు-ఎబఎ% తో ఒప్పందం కుదుర్చుకుంది . ట్రాన్స్‌జెండర్లు ముందుకు రాకుంటే, ఫిజికల్ వికలాంగులకు ఇంధన స్టేషన్‌ను అప్పగిస్తామని చెప్పారు. ట్రాన్సజెండర్ మహిళ బి మధుష మాట్లాడుతూ ఇంధన కేంద్రం ద్వారా తమకు శాశ్వత ఉపాధి లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. మరో ట్రాన్సజెండర్ మహిళ పి సుప్రియ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని గడపడానికి ఇదొక గొప్ప అవకాశం.

# తెలంగాణపై తుఫాన్ ప్రభావం!!

హైదరాబాద్,తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకుఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రెమాల్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారి తీవ్ర తుఫాన్ గా మారింది.. నిన్న సాగర్ ఐలాండ్ వద్ద తుఫాన్ తీరం దాటింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నల్గొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు నేడు వర్ష కురిసే అవకాశం ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు.. ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉంటే.. ఆదివారం తెలంగాణలో రెమాల్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురుగాలులకు రాష్ట్రంలో 14 మంది మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మృతి చెందగా.. శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్ లో గొడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

# సూడాన్‌కు మొబైల్ ఫోన్లు...

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసి సూడాన్ దేశానికి తరలిస్తున్న అంతర్జాతీయ సెల్‌ఫోన్ చోరీ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సూడాన్ దేశస్థుడితోపాటు 30 మంది హైదరాబాద్‌కు చెందిన ముఠా సభ్యులను అరెస్టుచేసి వారి నుంచి రూ.2 కోట్ల విలువైన 713 స్మార్ట్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సూచన టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీపెరుమాల్ ఆదివారం మీడియాకు ఉంది.నగరంలో మొబైల్ ఫోన్ స్నాచింగ్‌లు, సెల్‌ఫోన్ దోపిడీ, సెల్‌ఫోన్ కోసం హత్యలు కూడా జరుగుతున్నాయి. సెల్‌ఫోన్ దోపిడీ ముఠాలపై నిఘా పెట్టి కొన్ని రోజుల క్రితం ఒక ముఠాను అరెస్టు చేశారు. తాజాగా ఇదే తరహాలో సౌత్, ఈస్ట్, సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు రంగంలోకి దిగి మరో భారీ నెట్‌వర్క్‌ను ఛేదించారు. హైదరాబాద్‌లో సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసి సెల్‌ఫోన్ మరమ్మతులు చేసే రెస్టారెంట్‌కు విక్రయిస్తారు.అక్కడుండే టెక్నీషియన్స్ కొన్ని సెల్‌ఫోన్‌లను ధ్వంసం చేసి, ఆ ఫోన్ విడిభాగాలను అమ్మేస్తుంటారు, మరికొందరు సెల్‌ఫోన్ ఐఎంఇఐ నంబర్‌ను కూడా మార్చేసి విక్రయిస్తున్నారు. ఈ ఫోన్‌లను సూడాన్ దేశస్థుడు కొనుగోలు చేసి వాటిని అక్రమంగా తమ దేశానికి తరలిస్తారు. అరెస్టైయిన వారిలో స్నాచింగ్ చేసే వారితోపాటు టెక్నీషియన్లు, ఆయా సెల్‌ఫోన్‌లను కొనుగోలు చేసి విదేశాలకు తరలిస్తున్న సూడాన్ దేశస్థుడు ఉన్నారు. తాజాగా ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నమోదైన 27 కేసులు ఛేదించారు.

అరెస్టైన ముఠా సభ్యులు

ఓల్డ్‌సిటీకి చెందిన మహ్మద్ అమ్జద్, సయ్యద్ గయాజ్ హాస్మీ, షేక్ అన్సర్, మహ్మద్ ముజఫర్, మహ్మద్ ఖలీద్, మహ్మద్ దస్తగిరి, మహ్మద్ హామీర్, అహ్మద్ ఖాన్ మహమ్మద్, సయ్యద్, ద్ సాజీద్ అలియాస్ చాపల్ సాజిద్, సయ్యద్ షరీఫ్, మహ్మద్ ముస్తాఖ్ , అలియాస్ సల్మాన్, సయ్యద్ సలావుద్దీన్ అలియాస్ అమ్మ అరెస్టయ్యారు.

# భయపెడుతున్న రెస్టారెంట్లు

హైదరాబాద్, వీకెండ్స్ ఫుడ్ ని ఎంజాయ్ చేసేందుకు కొందరు రెస్టారెంట్లకు వెళ్తారు. ఇలా రెస్టారెంట్లకు వెళ్లే భోజన ప్రియులకు మాత్రం ఊహించిన షాక్ కి గురి అవుతున్నారు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని రెస్టారెంట్లో సీటు దొరకాలంటే కనీసం గంట నుంచి రెండు గంటల పాటు వేచి చూడాల్సినా పరిస్థితి..!అయితే ప్రస్తుతం అంతటి రద్దీ ఇప్పుడు కనిపించడం లేదు భాగ్యనగరంలో రెస్టారెంట్లు. సమయం, సందర్భం లేకుండా ఐస్ క్రీములు, కేక్స్ లాగించే యువత తమ అలవాటును కొనసాగించడానికి భయపడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహిస్తున్న వరుస రైడ్స్‌లో.. ఫుడ్‌లవర్స్‌కే కాదు, సాధారణ జనాలకూ దిమ్మ తిరిగిపోయేలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా.. చాలా హోటెల్స్‌లో కుళ్లిన పదార్థాలతో ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని నిర్ధారించారు తనిఖీ అధికారులు. కనీస శుభ్రత పాటించకుండా? రోజుల తరబడి స్టోర్‌చేసిన మాంసాన్ని.. వేడివేడిగా వడ్డిస్తూ.. జనాల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నట్టు తేల్చారు. ఇప్పటికే పలువురు బాధితులు.. తమకు అనారోగ్య స్థితికి కారణమైన హోటెల్స్‌పై కేసులు కూడా నమోదు చేశారు.గల్లీకో హోటెల్? రోడ్డుకో రెస్టారెంట్? విచ్చలవిడిగా వెలుస్తున్న ఫుడ్‌సెంటర్లు.. దీంతో విపరీతమైన కాంపిటీషన్ ఏర్పడింది. ఎలాగైనా సక్సెస్ కావాలని.. లాభాలబాట పట్టాలని.. కొన్ని హోటెల్స్ వికృతచేష్టలకు దిగుతున్నాయి. ఆహారం మిగిలితే పారేయకుండా.. స్టోరేజ్‌చేసి తర్వాతి రోజుకూడా కస్టమర్లకు వడ్డిస్తున్నారు. వాడిన నూనెలనే మళ్లీమళ్లీ వాడుతూ.. ఘోరమైన తప్పిదం చేస్తున్నారు. అయితే, ఆలస్యంగా మేల్కొన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు? ఇప్పుడు వరుస దాడులతో హడలెత్తిస్తున్నారు. హోటెల్సన్నీ ఈూఎ రూల్స్ పాటించాలని చెబుతున్నారు.కుళ్లిన ఆహారం తిని అనారోగ్యం పాలవుతున్నవారు.. ఆస్పత్రులకు భారీ సంఖ్యలో వస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. అపరిశుభ్రత, ప్రాసెస్ ఫుడ్, స్టోర్డ్ ఫుడ్‌ల కారణంగానే.. కడుపునొప్పి, లూస్ మోషన్స్.. మలంలో రక్తం రావడం.. నీరసించిపోవడం.. వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రైడ్స్‌తో హైదరాబాద్‌లోని రెస్టారెంట్ల నిర్వాహకులంతా అప్రమత్తమయ్యారు. హోటెల్స్ యజమానులందరూ? ఈూఎ రూల్స్ పాటించాలని సూచిస్తున్నారు.నగరవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అధికారులు రెస్టారెంట్లపై నిర్వహిస్తున్న దాడుల్లో బయటపడుతున్న విషయాలు దీనికి కారణం అని తెలుస్తోంది.పేరు గొప్ప ఊరు దిబ్బ అంటే ఇదేనేమో.. బయట అంత కళ్ళు చెదిరేలా కలరింగ్, కానీ లోపల అంత కంపే.. రెస్టారెంట్లు, ఐస్‌క్రీం పార్లర్, సూపర్ మార్కెట్లు.. ఒకటేమిటి కాదేది కల్తీకి అనర్హం.. కాదేది ఆరోగ్య కారకం అన్నట్టుగా నగరంలో పరిస్థితి దిగజారిందని తాజాగా అధికారుల దాడుల్లో వెల్లడైంది. హైదరాబాద్ మహా నగరంలో ఫుడ్ లవర్స్ కి ఫేవరెట్ బిర్యానీ సెంటర్లో, బ్రాండెడ్ ఐస్ క్రీమ్ పార్లర్లు.. సైతం ప్రమాణాలు పాటించడంలో దారుణంగా వెనుకబడి ఉన్నాయని తెలిసింది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస దాడులతో హడలెత్తిస్తున్నారు. ఒక్కో రెస్టారెంట్ అసలు భాగోతాన్ని బయటపెడుతున్నారు.ఈ దాడుల్లో సోషల్ మీడియాలో హైలెట్ అయ్యాయి. మరోవైపు కల్తీ ఉత్పత్తులు నిల్వ ఆహార పదార్థాలకు సంబంధించిన ఫోటోలు వీడియోలు సంబంధిత యాజమాన్యాలను ప్రశ్నిస్తూ నెటిజన్లు పోస్టులు పెట్టారు. ఈ క్రమంలోనే లకిడికాపూల్‌లోని ద్వారక హోటల్లో క్యారెట్ హల్వా తిన్న ఓ కస్టమర్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఈ వార్త తీవ్ర సంచలనం సృష్టించింది. ఇలా ఒకదాని తర్వాత ఒకటి ఏదోక ఇన్సిడెంట్ జరుగుతూనే ఉంది. ప్రస్తుతం బయట ఆహారం అంటేనే నగరవాసులు భయపడుతున్నారు. దీనికి గత మూడు రోజులుగా అధికారులు రెస్టారెంట్లపై చేస్తున్న రైడ్స్ ఏ కారణం అంటున్నారు.జీజీహెచ్‌ఎంసీతో కలిసి రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు రెస్టారెంట్లపై దాడులు చేశారు. మాసబ్ ట్యాంక్‌లోని పారడైజ్ బిర్యానీ సెంటర్, అస్లీ హైదరాబాద్ ఖానా వంటి ప్రముఖ రెస్టారెంట్లలో నిర్వహించిన దాడుల్లో ఇంతటి ఫుడ్ కలర్ ఆహారాన్ని గుర్తించారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా కిచెన్లను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఎక్కడా నిబంధనలు పాటించలేదని అధికారులు తెలిపారు. నాలుగు రోజులుగా సాగిన దాడుల్లో 100కి పైగా రెస్టారెంట్లు ఫుడ్ జాయింట్స్ పై తనిఖీలు చేసి అసలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో తిండి అంటేనే భయపడుతున్నారు భోజనప్రియులు.

# కాంగ్రెస్,ఆప్ మధ్యే పోటీ

న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల సమరాంగణం ముగింపునకు వస్తున్నది. ఏడు దశల పోలింగ్‌లో భాగంగా శనివారం ఆరో విడత ఎన్నికలు ముగియగా.. ఇక చిట్టచివరి విడతలో జూన్ 1న 8 రాష్ట్రాలు/యూటీలలోని 57 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. వీటిలో బీహార్ (8), హిమాచల్‌ప్రదేశ్ (4), జార?ండ్ (3), ఒడిషా (6), పంజాబ్ (13), యూపీ (13), పశ్చిమ బెంగాల్ (9) చండీగఢ్ (1) స్థానాలకు ఎన్నికలు జరగనున్నది. వీటిలో పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లోని మొత్తం స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరుగుతున్నది. ఈ రెండు రాష్ట్రాలలో గత ఎన్నికల్లో హిమాచల్‌లో కాషాయపార్టీ క్లీన్ స్వీప్ చేయగా.. పంజాబ్‌లో కాంగ్రెస్ 8, బీజేపీ 2, శిరోమణి అకాలీదళ్ 2, ఆప్ 1 స్థానం గెలుచుకున్నాయి.

హిమాచల్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

ఈసారి ఈ రెండు రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నంగా ఉన్నది. హిమాచల్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. అక్కడ నాలుగు స్థానాలనూ చేజిక్కించుకోవాలన్న పట్టుదలతో ఉన్నది. ఆ రాష్ట్రంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా అక్కడి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడేలా బీజేపీ ప్రోత్సహించిందనే ఆరోపణలు ఉన్నాయి. సంఖ్యా బలం లేకున్నా పోటీ కి నిలబడింది. ఆ తర్వాత ఆ పార్టీ వాళ్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి మెజారిటీ లేదని కూలదోసేలా ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ అధిష్ఠానం వెంటనే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టింది. పార్టీ ఫిరాయించిన వాళ్లపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. దీంతో బీజేపీ పాచిక అక్కడ పనిచేయలేదు.అనర్హత పడిన ఆరు అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలతో పాటు నాలుగు లోక్‌సభ స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనున్నది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రియాంక గాంధీ అన్నీ తానై వ్యవహరించారు. ఇప్పుడు కూడా లోక్‌సభ ఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఉప ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కూడా హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్, సీనియర్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వలె లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం సాధించేలా నేతలంతా ఐక్యతా రాగం వినిపిస్తున్నారు. దీంతో గత ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన కమలనాథులు ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

పంజాబ్‌లో బీజేపీ, అకాలీదళ్‌లది అస్తిత్వ పోరాటమే

పంచ నదుల రాష్ట్రంగా పేరొందిన పంజాబ్ రాష్ట్రంలో ఈసారి పోటీ ఆసక్తిగా ఉన్నది. ఈ రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 30 శాతానికి పైగా ఎస్సీ జనాభా ఉంటుంది. దీంతో ఇక్కడ బీఎస్పీ ప్రభావం కూడా ఉంటుంది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో అకాలీదళ్ ఉన్నప్పుడు భారీ విజయాలు సాధ్యమయ్యాయి. కానీ ఈసారి విడిగా పోటీ చేస్తుండటంతో ఆపార్టీలకు అంత అనుకూల పరిస్థితి

# రాజకీయ వారసత్వ పరంపర...బరిలో మాజీ సీఎంల బిడ్డలు

విజయవాడ :ఏపీలో ఆరుగురు మాజీ ముఖ్యమంత్రుల వారసులు ఈసారి ఎన్నికల బరిలో దిగారు. తమ ప్రత్యర్థులతో ఢీ అంటే ఢీ అని పోటీపడ్డారు. కొందరికి సునాయస విజయం ఖాయమని భావిస్తుంటే.. మరి కొందరి రాజకీయ భవిష్యత్తుపై ప్రశ్నల వర్షం కురుస్తోంది. ఈ రాజకీయ పరంపరలో ఎవరికి వారే ధీరులు.. కానీ, ఎన్నికల్లో మాత్రం గెలుపు ఓటములు అనేవి మాత్రం చాలా డిఫరెంట్ అంటున్నారు పరిశీలకులు. ఇ.. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల ఏడో విడత కొనసాగుతున్న వేళ.. మరో 11 రోజుల్లో ఫలితాలు రానున్నాయి. ఈ క్రమంలో ఎవరు గెలుస్తారు.. ఎవరు ఓటమి చెందుతారనే విషయంలో చర్చోపచర్చలు సాగుతున్నాయి. మూడు ప్రధాన పార్టీల్లోనూ అయిదుగురు మాజీ సీఎంల కుమారులు, మరో మాజీ సీఎం కుమారుడు, కుమార్తె నువ్వానేనా అనే రీతిలో పోటీ పడుతున్నారు. ఈ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి నెలకొంది. కాగా, ఈ ఆరుగురిలో ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడిపోతారనే అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో గెలవటం కన్నా.. ఓడిపోవటం ఖాయమంటూ బెట్టింగులు సాగుతున్నాయి. దీంతో బుకీలు కూడా రంగంలోకి దిగి పందేలకు తెరలేపారు.



వైఎస్ జగనన్న ..

దివంగత సీఎం వైఎస్సార్? తనయుడు జగన్ పులివెందుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈయనకు ప్రత్యేకత ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రిగా ఒక టర్మ్? పనిచేశారు. ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రిగా పనిచేసి హఠాన్మరణం చెందిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడిగా జగన్ సొంత పార్టీ పెట్టి ఏపీలో అధికారంలోకి వచ్చారు. ఆయన పులివెందుల నుంచి ఈసారి బరిలోకి దిగారు. విజయం సునాయాసమే అన్న టాక్? వినిపిస్తోంది. మెజారిటీ ఎంత అనే విషయంలోనే చర్చ జరుగుతోంది.

నారా లోకేశ్..

ఉమ్మడి ఏపీలో, విభజిత ఏపీలోనూ పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు కుమారుడుగా లోకేశ్ రాజకీయాల్లోకి వచ్చారు?. మంగళగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. లోకేష్ తాత ఎన్టీ రామారావు కూడా ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో లోకేశ్? మంగళగిరి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మరోసారి ఇక్కడే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బరిలో దిగారు. ఈసారి కూడా లోకేశ్? గట్టి పోటీ ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. అయితే.. గత ఓటమి సానుభూతితో గట్టెక్కే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

నాదెండ్ల మనోహర్..

జనసేన కీలక నేతగా ఉమ్మడి ఏపీ మాజీ ఉపసభాపతిగా నాదెండ్ల మనోహర్?కు మంచి పేరుంది. ఉమ్మడి ఏపీలో నెలరోజుల పాటు సీఎంగా పనిచేసిన నాదెండ్ల భాస్కరరావు కుమారుడిగా ఆయన రాజకీయ వారసత్వంలోకి వచ్చారు. తెనాలి నియోజకవర్గం నుంచి జనసేన నుంచి పోటీ చేశారు. గత ఎన్నికల్లో కూడా జనసేన నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈసారి వైసీపీ అభ్యర్థి నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడటంతో తన గెలుపుపై నాదెండ్ల మనోహర్ ధీమాగా ఉన్నారు.

నందమూరి బాలకృష్ణ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో దివంగత సీఎం , టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు.. సినీ హీరో నందమూరి తారక రామారావు అందరికీ సుపరిచితమే. అందరికీ అన్నగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఇక.. హిందూపురం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్టీఆర్? వారసుడిగా బాలకృష్ణ బరిలో ఉన్నారు. 2014, 2019 ఎన్నికల్లో వరసగా గెలిచిన బాలయ్య.. ఈసారి కూడా అదే ఊపులో విజయం సాధించి.. హ్యాట్రిక్ కొట్టాలని తహతహలాడుతున్నారు. కాగా, హిందూపురం నియోజకవర్గం పార్టీకే కాకుండా నందమూరి కుటుంబానికి కూడా కంచుకోట కావడంతో బాలయ్య గెలుపుపై అనుమానం లేదనే వాదనలున్నాయి. అయితే.. గతంలో కన్నా ఈసారి తీవ్ర పోటీని ఎదుర్కొన్నట్టు తెలుస్తోంది.

కోట్ల సూర్య ప్రకాశ్?రెడ్డి..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా పనిచేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడు కోట్ల సూర్యప్రకాశ్?రెడ్డి. గతంలో కర్నూలు ఎంపీగా పనిచేశారు. కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అయితే.. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీలో చేరారు. గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈసారి డోన్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. డోన్?లో బలమైన ప్రత్యర్థితో తలపడ్డారు. అయితే గెలుపుపై మాత్రం ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

నేదురుమిల్లి రామ్‌కుమార్ రెడ్డి..

ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రిగా పనిచేసిన నేదురుమిల్లి జనార్ధన్ రెడ్డి కుమారుడు రామ్ కుమార్ రెడ్డి. గతంలో తల్లి నేదురుమిల్లి రాజ్యలక్ష్మి మంత్రిగా కూడా పనిచేశారు. కాంగ్రెస్ నుంచి రామ్ కుమార్ రెడ్డి వైసీపీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు.అక్కడ టీడీపీ కూడా స్ట్రాంగ్ గానే ఉంది. నేదురుమిల్లి కుటుంబంపై సానుభూతితో రామ్?కుమార్?రెడ్డి విజయం తథ్యమని అంటున్నారు. ఇదే విషయంపై రామ్ కూడా అంతే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్ షర్మిల..

ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయగా షర్మిల తొలిసారి ఎన్నికల బరిలో దిగారు. 2019 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నప్పటికీ తన అన్న జగన్? కోసం ప్రచారం నిర్వహించారు. అయితే.. తెలంగాణలో వైఎస్సార్?టీపీ పేరుతో పార్టీని పెట్టి అక్కడ కొంతకాలం రాజకీయాలు సాగించారు. ఇక.. ఆ పార్టీని కాంగ్రెస్?లో విలీనం చేసి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. కాగా, ఈ ఎన్నికల్లో కడప లోక్?సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా షర్మిల బరిలో దిగారు. కానీ, తన సొంత కుటుంబం నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నారు. తన తండ్రి ఆశయాలతో పాటు తన కుటుంబ నేపథ్యం తనను పార్లమెంటుకు పంపుతుందనే భావనలో ఉన్నారు. ఇలా ఆరుగురు మాజీ ముఖ్యమంత్రుల బిడ్డలు ఈ ఎన్నికల్లో పోటీచేశారు. వారి రాజకీయ వారసత్వం.. భవిష్యత్తును పరీక్షించుకుంటున్నారు. మరి జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాలతో వీరి పరంపర ఏమవుతుందో తేలిపోనుంది.

దగ్గుబాటి పురందేశ్వరీ

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు తనయ దగ్గుబాటి పురం దేశ్వరీ%ా% ప్రస్తుతం బీజేపీ అభ్యర్థిగా రాజమండ్రిలో పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పురందేశ్వరీ విశాఖపట్నం ఎంపీగా పోటీచేశారు. కేంద్ర మంత్రిగా పని చేశారు. రాజకీయ ఎత్తుగడలో ధీశాలి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పని చేశారు. ఏపీలో అంతంత మాత్రంగా కనిపించే బీజేపీనే తన శైలిలో నడిపింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించారు. ఈ స్థితిలో వైసీపీ అభ్యర్థిపై పోటీ చేస్తున్న పురందేశ్వరీ గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. కానీ జనసేన, టీడీపీ బలగంతో ఆమె ఎంపీ గెలవటం ఖాయం. కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం ఖాయమని కమలనాథులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఈదురుగాలులతో బంగ్లాదేశ్ అతలాకుతలం

కోల్‌కతా/విశాఖపట్టణం,తీవ్ర తుఫానుగా బలపడిన 'రెమాల్' పశ్చిమబెంగాల్‌లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్‌లోని మంగ్లా పోర్టు సమీపంలోని ఖేపుపుర మధ్య ఆదివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటలకు 120-135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు రెమాల్ ఆదివారం రాత్రి బంగ్లాదేశాన్ని తీరాన్ని తాకిందని, బెంగాల్ తీరాన్ని దాటే పక్రియను ప్రారంభించిందని అక్కడి అధికారులు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12.00-1.00 మధ్య తీరాన్ని దాటిందని, ఆ తర్వాత రెమాల్ తుఫాన్ బలహీనపడుతుందని తెలిపారు. పశ్చిమబెంగాల్ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లక్ష మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టు అధికారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమాన సర్వీసులను రద్దు చేశారు. తుఫాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో 8 లక్షల మందికి పైగా ప్రజలను అక్కడి అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో మంగళవారం వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాలపై రీమల్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఓ వైపు ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే అంతలోనే వాతావరణం మారిపోతుంది. తెలంగాణలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలుల ధాటికి ప్రజలు ప్రజలు చిగురుటాకులా వణికిపోయారు. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో 15 మంది వరకు చనిపోయారు. భారీగా భారీ ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు కొమ్ముగుట్టలో వర్షం ధాటికి నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మల్లేష్ (38), అతని కుమార్తె అనూష (11), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన కూలీలు చెన్నమ్మ (37) రాములు(40) అక్కడికక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లిలో చెట్టుకొమ్మలు విరిగిపడి యాదాద్రి జిల్లా బొమ్మలరామారంనకు చెందిన నాగిరెడ్డి రామిరెడ్డి, ధనంజయ్య దుర్మరణం చెందారు. ములుగు మండలం క్షీరాసాగర్‌లో గోడ కూలి ఇద్దరు మరణించారు. ఈదురుగాలుల ధాటికి కోళ్లఫారం గోడ కూలడంతో గణపురం గ్రామానికి చెందిన గంగ గౌరీశంకర్ (30), చంద్రాయణగుట్టకు చెందిన భాగ్య(40) చుట్టాల వద్దకు వచ్చి మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్‌కర్నూల్ సమీపంలోని మంతటి చౌరస్తా దగ్గర షెడ్డుపై నుంచి సిమెంటు ఇటుకలు పడి వికారాబాద్ జిల్లా బషీర్‌బాద్ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన వేణు (34) మృతి చెందాడు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు రైతులు మృత్యువాత పడ్డారు. బిజినేపల్లి మండలం నంది ఒడ్డెమాన్‌లో రైతు అంజన్‌రెడ్డి (49), తిమ్మాజీపేట మండలం మారేపల్లిలో రైతు కుమ్మరి వెంకటయ్య (55) పొలంలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు గురయ్యారు. తెలకపల్లికి చెందిన దండు లక్ష్మణ్ (12) పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ శివారు హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. వనస్థలిపురం గణేష్ ఆలయం రోడ్డులో భారీ చెట్టు కూలిపోవడంతో ట్రాఫిక్ జాం అయ్యింది. పలు కార్లు దెబ్బతిన్నాయి. హయత్‌నగర్-1 డిపోలో చెట్టు విరిగి పడడంతో బస్సు ధ్వంసమైంది. అర్ధరాత్రి వరకు విద్యుత్ లేక చాలా కాలనీల్లో జనం అల్లాడిపోయారు. రాయదుర్గం, గచ్చిబౌలి, టీఎన్‌జీవో కాలనీ, గౌరవెలి ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడ్డాయి. వర్షం ధాటికి ఐకియా, బయో డైవర్సిటీ, కొండాపూర్ సర్కిల్, గచ్చిబౌలి ఔటర్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. రీమల్ తుఫాన్ దాటికి తెలంగాణలో వర్షాలు కురవగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. పలుచోట్ల వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ హెచ్చరించారు. తీవ్ర తుఫాన్ ప్రభావంతో ఏపీలోని ప్రధాన ఓడరేవుల్లో ఆదివారం రెండవ నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఉప్పాడ బీచ్ రోడ్డు నుంచి కాకినాడ వెళ్లే వివిధ వాహనాల రాకపోకలను కొత్తపల్లి మండల పోలీసులు ఆపేశారు. గోర్స, పండూరు, పిఠాపురం మీదుగా కాకినాడ చేరుకోవాలని సూచించారు.

# జగన్ సర్కార్‌పై నిరుద్యోగల స్పందన



అమరావతి,మరో నాలుగౌఐదు రోజుల్లో..అంటే జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికలు జగన్ సమర్థతకు పరీక్ష కాబోతున్నాయి. సిఎంగా యాన 99శాతం పనులు లేదా హామీలు పూర్తి చేశానిన ప్రకటించారు. పనులు లేదా హామీలంటే నేరుగా డబ్బులు వేయడం అన్నది ఆయన నిఘంటువు అర్థం. డబ్బులు వేయడమే పాలన అయితే అందుకు సిఎంలు అవసరం లేదు. ప్రభుత్వం కూడా అసవరం లేదు. గత ఐదేళ్లో రాష్ట్రం పూర్తిగా దివాళా తసింది. 7లక్షల కోట్లకు పైగానే అప్పులు చేసినట్లు తేలింది. నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. మటట్ఇ, ఇసుక, మద్యం, గంజాయి వ్యాపారాలు బాగుపడ్డాయి. అడ్డగోలుగా రాష్ట్రంపై మాఫియా దండెత్తింది. నిలదీసిన వారిని నిలువునా చీల్చారు. ఉద్యోగాల కల్పన జరగలేదు. రాజధాని లేకుండా పోయింది. పోలవరం పడకేసింది. ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని జరగలేదు. అయితే దీనిని ప్రజలు ఎలా స్వీకరించారన్నది తేలనుంది. ఇదే అభివృద్ధి అనుకుంటే ప్రజలు జగన్‌కు బ్రహ్మరథం పట్టివుంటారు. కాదనుకుంటే ఓటర్లు మరో రకంగా స్పందించది ఉంటారు. ఇదంతా మరో ఐదు రోజుల్లో తేలనుంది. ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల ప్రకటన చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లుగా కాలయాపన చేసి ఇప్పుడు ప్రకటించడం, అది కోర్టుల్లో నలిగి వాయిదా పడడం వంటివి జగన్ అసమర్థతకు నిర్శనంగా చూడాలి. జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక పక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, నోటిఫికేషన్ వెలువరించింది. భారీగా ఆశల కల్పించి వారిమీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం. ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టడమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపించింది. దీనిపై నిరుద్యోగులు ఎలా స్పందిచారన్నది కూడా తేల్చబోతున్నారు. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు ప్రచారం వేసుకోవడం అర్థరహితం. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ, ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం, అది కోర్టుల కారణంగా ఆగిపోవడం నిరుద్యోగులను మోసగించటమే! ఇవన్నీమొన్నటి ఎన్నికల్లో అంశాలుగా మారాయి. వీటిపై ప్రజలు ఎలా స్పందించారన్నది కూడా తేలనుంది. 4న బాక్సులు విప్పితే ప్రజల మనోగతం ఏంటన్నది సుస్పష్టం కానుంది.

# ఇంటర్వ్యూలు దేనికి నిదర్శనం?

న్యూఢిల్లీ,దేశ ప్రధానిగా పదేళ్లు వ్యవహరించిన నరేంద్రమోడీ.. గతంలో ఎప్పుడూ చేయని పనులు.. ఆయన నుంచి ఏ మాత్రం ఆశించని పనులు చేయటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సాధారణంగా ప్రధానమంత్రులు ఎవరైనా సరే.. మీడియాతోనూ.. మీడియాకు సంబంధించిన కొందరితోనూ టచ్ లో ఉంటారు. కనీసం ఏడాదిలో ఒకసారైనా విలేకరుల సమావేశాన్ని నిర్వహిస్తుంటారు. కానీ.. మోడీ అందుకు భిన్నం. ఆయన ఎప్పుడూ ప్రత్యేకంగా ఒక విలేకరుల సమావేశాన్ని నిర్వహించటం కనిపించదు. అంతేకాదు.. తన విదేశీ పర్యటనల సందర్భంగా మీడియా ప్రతినిధులను తనతో తీసుకెళ్లే సంప్రదాయానికి ఆయన ఎప్పుడో మంగళం పాడేశారు.ప్రధానమంత్రి విదేశీ పర్యటనల సందర్భంగా ఏం జరుగుతుందన్న విషయాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని సీనియర్ జర్నలిస్టులకు ఇవ్వటం నరేంద్ర మోడీకి ఇష్టం లేకపోవచ్చు. లేదంటే.. అనవసరమైన ఖర్చుగా ఆయన భావిస్తూ ఉండొచ్చు. మొత్తంగా మీడియాకు తనకు మధ్య దూరం ఉండాలని నరేంద్ర మోడీ ఆశించొచ్చు. కారణం ఏదైనా కానీ.. మీడియాను తనకు దగ్గరగా రాకుండా ఉండేలా చేయటం మాత్రం కామన్ గా చెప్పాలి.అలాంటి మోడీ.. రోటీన్ కు భిన్నంగా వ్యవహరిస్తూ ఉండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతంలో ఎప్పుడూ లేని రీతిలో ఆయన ఈసారి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. సాధారణంగా ఆయన విదేశీ మీడియా సంస్థలకు చెందిన కొందరితోనూ.. స్వదేశంలోనూ ఎంపిక చేసుకున్న ఇద్దరు ముగ్గురితో మినహా మాట్లాడటానికి మక్కువ చూపటం కనిపించదు.అందుకు భిన్నంగా తన వాణిని.. వాదనను దేశ ప్రజలందరికి తెలిసేలా చేయటం కోసం ఆయన తెగ ప్రయత్నిస్తున్నారు. జాతీయ స్థాయి మీడియా సంస్థలు మాత్రమే కాదు.. ప్రాంతీయంగా కూడా పేరున్న సంస్థలు కొన్నింటిని ప్రత్యేకంగా ఎంపిక చేసుకొని స్పెషల్ ఇంటర్వ్యూలు ఇవ్వటం చూస్తున్నాం. చూస్తుండగానే.. అదో పరంపరగా మారింది. లెక్కకు మిక్కిలి అన్న చందంగా ఆయన ఇంటర్వ్యూల ప్రవాహం సాగుతోంది. అన్నింటిలోనూ ఒకటే లెక్క. ఆయన చెబుతుంటారు. ఆయన్ను ప్రశ్నలు అడగాల్సిన వారు అడగకుండా ఆయన చెప్పింది రాసుకుంటూనో.. రికార్డు చేసుకుంటూనో ఉండివాల్సింది.సూటిగా ప్రశ్నలు అడిగే అవకాశం ఇవ్వని మోడీ.. ఒకవేళ అలాంటి పరిస్థితి అనుకోకుండా ఏర్పడితే.. ఆ వెంటనే సంబంధం లేని రీతిలో సమాధానాలు చెప్పినట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు.. దేశంలో సూటిగా.. ముఖం పగిలేలా ప్రశ్నలు అడుగుతారన్న

# నగరం...నకిలీల మయం..



హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుంచి అక్రమార్కుల ఏరివేత విషయంలో దూకుడు పెంచింది. మొన్నటి వరకూ డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపిన సర్కార్.. గత నాలుగైదు రోజులుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రముఖ హోటల్లు మార్కెట్ మాల్స్ పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు చేశారు. పలు హోటళ్లలో కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. ఇప్పుడు తెలంగాణ వైద్య మండలి అధికారులు పలు క్లినిక్స్‌పై దాడి చేశారు. హైదరాబాద్, మేడ్చల్ పరిధిలోని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్‌లలో నిర్వహించిన తనిఖీల్లో 50 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. 8 మంది సభ్యులు వేర్వేరు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తోన్న పలు క్లినిక్స్‌ను సీజ్ చేశారు. కొందరు నకిలీ వైద్యులు ఆరోగ్య కేంద్రాల్లో రోగులను చేర్చుకుని అధికంగా యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. డాక్టర్లుగా చెలామణి అవుతూ వారికి అనుసంధానంగా మెడికల్ షాపులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు అధికారులు. దాదాపు 50 మంది నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసి, ఇద్దరిని జైలుకు పంపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ వైద్యులు, క్లినిక్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. తప్పుడు ప్రకటనలతో ఔషధాలు తయారు చేసి ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇస్తోన్న తయారీ సంస్థలపైనా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన అధికారులు.. కొన్ని చోట్ల సోదాల్లో నకిలీ ఔషధాలు గుర్తించారు. ప్రజలు ఇలాంటి ఔషధాల పట్ల అలర్ట్‌గా ఉండాలని సూచించారు. నకిలీ మెడిషిన్ విక్రయాలపై టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డ్రగ్ కంట్రోల్ అధికారులు సూచించారు. వ: జ్వరం వచ్చిందని వీధి చివర ఉండే క్లీనిక్‌కు వెళుతున్నారా? అయితే తస్మాత్ జాగ్రత్త.. నల్లకోటు వేసుకున్న ప్రతివారు లాయర్లూ కాదు. అలానే తెల్లకోటు వేసుకున్న ప్రతివారు డాక్టరూ కానక్కర్లేదు.. అందుకే మీకు ఇంజెక్షన్ చేసే డాక్టర్ అసలు డాక్టరేనా..? అతను లేదా ఆమె రాసే మందులు నిజంగా మన బాడీకి అవసరమేనా? అన్నది ఆలోచించండి.. లేదంటే ఉన్న రోగం పోతుందో లేదో తెలియదు కానీ.. కొత్త రోగం రావడం మాత్రం గ్యారెంటీగా కనిపిస్తోంది ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. డాక్టర్లు అంటూ బోర్డులు ఉంటాయి. ఆసుపత్రులు వెలుస్తాయి. పక్కనే మెడికల్ షాప్‌లు.. ఆ పక్కనే డయాగ్నొస్టిక్ సెంటర్లు. ఎవరైనా ఇబ్బంది పడుతూ వచ్చారంటే చాలు. ఇక్కడ ఫీజులు.. అక్కడ టెస్టులు.. వెళ్లేప్పుడు మిగిలిన డబ్బులను మెడికల్ షాపుల్లో సమర్పించుకొని వెళ్లడం. ఇదే తంతు జరుగుతోంది. మరి వీటన్నింటికి అనుమతులు ఉంటాయా అంటే ఉండవు. పోనీ రోగం చేయాల్సిన పద్ధతుల్లో నయం చేస్తున్నారా? అంటే అదీ లేదు. అప్పటికప్పుడు నయం కావడానికి హైడోస్ యాంటి బయాటిక్స్ వాడటం. దీంతో అసలుకే మోసం వస్తుందంటున్నారు అసలైన డాక్టర్లు? తెలంగాణ స్టేట్‌వైడ్‌గా సోదాలు జరుపుతున్నారు తెలంగాణ వైద్య మండలి సభ్యులు. ఎలాంటి సర్టిఫికెట్స్ లేకుండా.. ఖీఓఖ ముసుగులో ఆసుపత్రులను నడుపుతున్న వారి భరతం పడుతున్నారు. ఒక్క హైదరాబాద్‌లోని చింతల్, షాపూర్‌నగర్ ప్రాంతాల్లో సోదాలు చేస్తే.. 50 మంది నకిలీ డాక్టర్ల లెక్క తేలింది. ఏ ఇబ్బంది ఉంది అని బాధితులు వచ్చినా.. ఆసుపత్రుల్లో చేర్చుకోవడం.. పెద్ద సంఖ్యలో యాంటీ బయాటిక్స్ ఇవ్వడం. ఇదే సీన్ ప్రతిసారి రీపిట్ అవుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు.. ఇప్పటికే స్టేట్‌వైడ్‌గా సోదాలు మొదలుపెట్టారు. 50 మంది డాక్టర్లపై ఈఎఖీలు కూడా నమోదు చేశారు. ఇప్పటికే కొంత మందిని జైలుకు కూడా పంపారు. రోగులకు చికిత్స చేయాలంటే ఉండాల్సింది. ముందు సరైన అవగాహన.. తగినంత నాలెడ్జ్.. అన్నింటికంటే కావాల్సింది అనుభవం. బట్ చాలామంది నకిలీ డాక్టర్లుగా చెలామణి అవుతున్న వారికి ఇవేవీ ఉండవు. కానీ ట్రీట్‌మెంట్ చేసేస్తారు.. కొన్ని సార్లు ప్రాణాలు కూడా తీస్తారు. నిజానికి రూల్స్ ప్రకారం ఆర్‌ఎంపీ, పీఎంపీలు.. ఫస్ట్ ఎయిడ్ చేసేందుకు మాత్రమే పరిమితం కావాలి. తమ సెంటర్‌కు ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు మాత్రమే పెట్టుకోవాలి. పసి పిల్లల నుంచి పండు ముసలి వరకు హేవీ డోస్ ఇంజక్షన్లు.. పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్ ఇచ్చేస్తున్నారు. వీటి వల్ల ఉన్న రోగం తగ్గకపోగా కొత్తగా ఫిట్స్ రావడం. బీపీ పెరగడం, తగ్గడం, తల తిరగడం, వాంతులు, ఒంటి నొప్పులు కొత్తగా తయారవుతున్నాయి. ఈ టైమ్‌లో సరైన ట్రీట్‌మెంట్ అందకపోతే.. మరణమే శరణమవుతుంది.. చాలా రోజులుగా ఆర్‌ఎంపీ, పీఎంపీలపై సర్కార్ కంట్రోల్ లేదు. దీంతో వాడకో క్లినిక్ ఏర్పాటు చేసి ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. ఏదైనా ఓ హాస్పిటల్‌లో నాలుగు నెలలు పనిచేస్తే చాలు. తర్వాత ఆర్‌ఎంపీలుగా అవతారం ఎత్తేవారి సంఖ్య పెరుగుతోంది. దీంతో రేవంత్ సర్కార్ వీరిపై ఫోకస్ చేసింది. క్లినిక్ పేరుతో ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న వారిపై ఉక్కుపాదం మోపుతోంది. మూడు నెలలుగా ఖీఓఖ, ఖఓఖ ప్రాక్టీషనర్లపై వరుసగా తనిఖీలు చేస్తోంది. ఇదంతా నాణేనాకి ఒకవైపు.. మరోవైపు తాము ఏ అక్రమాలు చేయలేదంటున్నారు ఆర్‌ఎంపీ డాక్టర్లు.. వెంటనే ప్రభుత్వం సోదాలను ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. తాము ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేస్తున్నామని చెబుతున్నారు. కావాలనే తమపై కేసులు నమోదు చేస్తున్నారనేది వారి ఆరోపణ.. నిజంగా ఫస్ట్ ఎయిడ్ చేసే వారికి ఎలాంటి బాధ లేదు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కాకుండా..క్లినిక్ అనే బోర్డు ఉన్నా.. ఆ క్లినిక్‌లో బెడ్స్ ఉన్నా..మెడికల్ షాప్స్ ఉన్నా.. ఇకనైనా వెంటనే తొలగించండి. లేదా నేడో, రేపో అధికారులు వస్తారు. కేసులు నమోదు చేస్తారు.. ఇది మాత్రం తథ్యం.

# టీపీసీసీ ఎవరికి దక్కేనో...

హైదరాబాద్,తెలంగాణలో టీపీసీసీ పదవి రేసులో చాలా మంది నేతలు అధిష్టానం వద్ద క్యూ కడుతున్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రితో పాటు టీపీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో టీపీసీసీ అధ్యక్ష పదవిపై చాలా మంది నేతలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. మొన్నటి వరకు తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో టీపీసీసీ చీఫ్ గా సీఎం రేవంత్ రెడ్డినే కొనసాగించింది కాంగ్రెస్ అధిష్టానం. పైగా పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు గానూ 14 నియోజకవర్గాల్లో విజయం సాధించాలని టార్గెట్ ఇచ్చినట్లు వార్తలు వినిపించాయి. దీంతో అన్నీతానై ప్రచార బాధ్యతలు నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఆ ఎన్నికలు ముగిసి 10 రోజులు గడిచిపోయింది. ఎన్నికల ఫలితాలు కూడా జూన్ 4న రానున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని పదవీ బాధ్యతల నుంచి సీఎం రేవంత్ నిష్క్రమించే అవకాశం ఉంది. ఇకపై కేవలం పరిపాలనా సంబంధిత విషయాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఖాళీ అయ్యే పదవి రేసులో అరడజనుకు పైగా నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ముందుగా డిప్యూటీ సీఎంగా ఉన్న భట్టి విక్రమార్క కూడా టీపీసీసీ చీఫ్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో కర్ణాటక ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవి సిద్దరామయ్యకు కేటాయించే తరుణంలో డిప్యూటీ సీఎంతో పాటు కర్ణాటక అధ్యక్షుని పదవీ బాధ్యతలు కూడా డీకే శివకుమార్?కు కేటాయించిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే ఈ పదవిపై జగ్గారెడ్డి కూడా గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఆయన ఇప్పటికే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన తరుణంలో ఏదైనా పార్టీ బాధ్యతలు కేటాయించాలన ఆశగా ఉన్నారు. అందులో భాగంగానే ఈ అధ్యక్ష్యపదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ జాబితాలో వినిపిస్తున్న మరో పేరు పొన్నం ప్రభాకర్. ఈయనకు ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్?లో స్థానం కల్పించారు. అయితే తాను స్టూడెంట్ యూనియన్ లీడర్ గా ఉన్నప్పటి నుంచే ఈ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నానని



అందుకే అధ్యక్షుని బాధ్యతలు కేటాయిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అధిష్టానానికి తెలిపినట్లు సమాచారం. ఇలా కాకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గానికి ఈ పదవి ఇవ్వాలని అధిష్టానం ఆలోచిస్తే.. మధుయాష్కీ గౌడ్ పేరు కూడా బలంగా వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కుమార్ కూడా ఈ పదవి కోసం ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. పైగా బీసీలకు కాంగ్రెస్ పెద్దపీట వేస్తామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులగణన చేస్తామని చెప్పిన మాటపై కట్టుబడి ఉండేందుకు ఈ పదవిని బీసీ నాయకుడికి ఇచ్చే ఆలోచనలో కూడా ఉన్నట్లు సమాచారం. అయితే ఇలా ఎవరికి వారే కీలక నేతలు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షపదవిపై ఆశలు పెట్టుకోవడంతో ఈ సీటు ఎవరికి వరిస్తుందా అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది. లోక్ సభ ఎన్నికల ఫలితాల తరువాత దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుని స్పష్టమైన ప్రకటన వెలువరిచే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

# హిమాచల్‌లో సెగలు పుట్టిస్తున్న ఎన్నికల వేడి..



సిమ్లా, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల వేడి సెగలు పుట్టిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల చివరి విడతలో భాగంగా జూన్ 1న రాష్ట్రంలోని నాలుగు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడంతో ఆ స్థానాలకు కూడా ఈ విడతలోనే ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి ఈ ఆరుగురు బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తున్నారు. బీఎస్పీ బరిలో, రాష్ట్రంలో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ నెలకొంది. 2014, 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు స్థానాలనూ(సిమ్లా, కంగ్రా, హమీర్‌పూర్, మండి) బీజేపీ కైవసం చేసుకుంది. అయితే ఈసారి కమలం పార్టీకి గెలుపు అంత సులువు కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీకి వరద పోటు

హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సొంత రాష్ట్రం. ఈ నేపథ్యంలో ఈసారి కూడా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఛాన్స్ ఇవ్వకూడదని కోరుతోంది. ఎన్నికల సమయంలో యువతకు లక్ష ఉద్యోగాలు, ఉచిత విద్యుత్తు, మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం వంటి హామీలను ప్రభుత్వం చేయలేదని ప్రధాని మోదీ, అమిత్‌షా సహా బీజేపీ నేతలు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేశారు. రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు, యూసీసీ వంటి అంశాలు ఓట్లు రావచ్చని ఆశలు పెట్టుకున్నది. ప్రధానంగా మోదీ కరిష్మాపైనే బీజేపీ ఆధారపడుతోంది. వరదల సమయంలో కేంద్రం నుంచి సరైన సహకారం అందకపోవడంపై రాష్ట్ర ప్రజల్లో బీజేపీపై అసంతృప్తి నెలకొంది.

కాంగ్రెస్ పట్టు బిగించేనా?

తమ ఒకటిన్నరేండ్ల ప్రభుత్వ పనితీరును చూసి ఓటేయాలని సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు ప్రజలను కోరుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, కూల్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తున్నాయని కమలం పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపుతున్నదని, విపత్తులో ఎలాంటి సాయం చేయలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

ఎన్నికల్లో కీలకంగా పలు అంశాలు

ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, కనెక్టివిటీ వంటి అంశాలు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రధానాంశాలుగా. ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు నిర్మాణం, రైలు కనెక్టివిటీ సౌకర్యంతోపాటు వెంబడి పర్యాటక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి విపక్షాలు అధికార బీజేపీని లక్ష్యంగా చేసుకుంటున్నాయి.

ఇప్పటికే స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అంతర్గత పోరుతో సతమతమవుతోంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ పంచన చేరారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో గెలువడంతోపాటు ఉప ఎన్నికల్లోనూ విజయం సాధించడం కాంగ్రెస్‌కు సవాల్‌గా మారింది. అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే గెలువలేకపోతే, అది ప్రతికూల సంకేతాలు పంపే అవకాశం ఉందని హస్తం పార్టీ నేతలు ప్రకటించారు. అసెంబ్లీలో అతిస్వల్ప మెజార్టీతో నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలాంటి అస్థిరత లేకుండా ఎన్నికలు కొనసాగించాలంటే, ఉప జరుగుతున్న స్థానాలను గెలుచుకోవడం కాంగ్రెస్‌కు తప్పనిసరి అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. లేకుంటే భవిష్యత్తులో ఏ పరిణామాలైనా చోటుచేసుకునే అవకాశం లేకపోలేదని, ప్రభుత్వ మనుగడకే ముప్పు రావొచ్చని విశ్లేషిస్తున్నారు. 68 స్థానాలు ఉన్న హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో ఆరుగురు ఎమ్మెల్యే ఫిరాయింపు తర్వాత మెజార్టీ మార్క్ 32గా ఉన్నది. ప్రస్తుతం కాంగ్రెస్‌కు 34 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

# జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే..

హైదరాబాద్,జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. దేశ తొలిప్రదాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం ఈ స్థాయిలో ఉందంటే దానికి కారణం నెహ్రూ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో వ్యవసాయానికి,పరిశ్రామికంగా దేశం ఎంతో అభివృద్ధి చెందింది. కొన్ని దృష్ట శక్తులు దేశానికి ఆయన చేసిన సేవలు , త్యాగాన్ని తగ్గించేందుకే కుట్ర అందించారు. కాశ్మీర్ అంశం అప్పుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేర్చిన అంశమే ఉన్నప్పుడు ఆర్టికల్ 370డి అన్నారు. స్వాతంత్రం ఎప్పుడు వచ్చింది కాంగ్రెస్ ఆద్వర్యంలో కాదా? అని ప్రశ్నించారు. జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. కాంగ్రెస్ నేతలను విమర్శించడం సరికాదన్నారు. మతసామరస్యం కాపాడాల్సిన ప్రధాని నే.. దేశంలో మత విద్వేషం పెంచుతున్నారు. ఆర్థిక వెనుకబాటు తనం కారణంతో రిజర్వేషన్లు ఇస్తున్న మోడీ.. ఆ కోటలో మైనారిటీలు కూడా బెనిఫిట్ పొందారని తెలిపారు. తెలంగాణకి వచ్చి మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తా అంటాడన్నారు. పదేళ్ళలో హిందు సమాజం కి బీజేపీ ఏదైనా లబ్ది చేకూర్చారా..? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో 75 శాతం హిందు సమాజం.. ఈబీడబ్లూసీ రిజర్వేషన్లలో




లబ్ది చేకూర్చకుండా చేసింది మోడీ కదా..? అని ఉంది. తెలంగాణలో 4 శాతం మైనార్టీ రిజర్వేషన్లు తొలగిస్తే ఈబీడబ్లూసీ రిజర్వేషన్ లో లబ్ది పొందరా..? అని ప్రశ్నించారు. ముస్లిం రిజెర్వేషన్ ఇస్తున్నది మోడీ అన్నారు. ఆర్థిక వెనుకబాటు ఆధారంగా రిజెర్వేషన్ మేము ఇచ్చింది. దళితులు బీసీ,ఎస్టీల హక్కులు బీజేపీ కాలరాస్తోందన్నారు. మత విద్వేషాలు పెంచి బీజేపీ లబ్దిపొందాలని చూస్తున్నారు. కానీ హిందువులకు మేలుచేసింది.

# వెనక్కి తగ్గిన ప్రభుత్వం.. సన్నబియ్యం టెండర్లు రద్దు

హైదరాబాద్, సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసింది పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా కావడం గమనార్హం. దీనితో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజన పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలిచింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్లు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్నా పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు. సివిల్‌సైప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ ఈ కుంభకోణంలో కీలకపాత్ర నిర్వహిస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గుర్తించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. సన్నబియ్యం కొనుగోలు చేసిన వెంటనే టెండర్లను రద్దు చేయడం అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు.

అయినవాళ్లకు అంటగట్టేందుకు?

ధాన్యం టెండర్లలో అధికారులు కొందరికి లాభం చేకూర్చేలా ప్రవర్తించారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. పౌరసరఫరాల శాఖ వద్ద ఉన్న 1.59 లక్షల టన్నుల



సన్న ధాన్యాన్ని ధరకే విక్రయించారు, మళ్లీ ఎక్కువ ధరకు సన్న బియ్యం కొనుగోలు చేయాలనే నిర్ణయంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్కడ ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్‌ను దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ధాన్యం టెండర్లను దక్కించుకున్న ఈ సంస్థలు.. నిర్ణీత గడువులోగా ధాన్యం ఎత్తడంలో విఫలమయ్యాయి. అవే కంపెనీలకు బియ్యం టెండర్లను కట్టబెట్టాలని అనుకోవడంతో అనుమానాలు ఎక్కువయ్యాయి. ఇదంతా పక్కా ప్లాన్ ప్రకారమే జరుగుతున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## అకడమిక్ క్యాలెండర్ రెడీ

హైదరాబాద్,వేసవి సెలవులు ముగుస్తున్నాయి. మరో రెండు వారాల్లో స్కూళు తెరచుకోనున్నాయి. జూన్12 నుంచి స్కూళ్లు రీఓపెన్ చేయనున్నట్టు విద్యాశాఖ ప్రకటించింది. ఈ లోపు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. జూన్ 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ 11 రోజుల పాటు కార్యక్రమాన్ని జరపనున్నారు. అంతేకాదు.. 2024?25 అకడమిక్ ఇయర్ క్యాలెండర్‌ను కూడా విద్యాశాఖ రిలీజ్ చేసింది. వచ్చే ఏడాది 229 రోజులు వర్కింగ్ డేస్ నిర్ణయించారు.

# వరంగల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ గురి




వరంగల్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌పై గురి పెట్టింది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు వన్ బై వన్ హస్తం గూటికి క్యూ కడుతున్నారు. ఏకంగా ఓరుగల్లు మేయర్ కూడా అదే రూట్‌లో ఉన్నారన్న ప్రచారంతో అలర్ట్ అవుతోంది గులాబీ పార్టీ. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ లిస్టులో ఇంకా ఎంతమందున్నారు? గ్రేటర్ కుర్చీకి కాంగ్రెస్ ఎంత దూరంలో ఉంది? కుర్చీలాటలో బీఆర్ఎస్ పట్టు నిలుస్తుందా? కాంగ్రెస్ ఎత్తు ఫలిస్తుందా? ఇదే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న చర్చ. పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి.. కానీ వరంగల్ లో మాత్రం పొలిటికల్ హీట్ చల్ల బడడం లేదు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవిశ్వాసం తీర్మానంపై హాట్ హాట్ చర్చ జరుగుతుంది. మేయర్ కుర్చీలో కూర్చోబెట్టిన వారే ఇప్పుడు కుర్చీ దింపడానికి కసరత్తు చేస్తున్నారట. ఓరుగల్లు మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతలు, కార్పొరేటర్లు మేయర్ గుండు సుధారాణి పై అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు, కార్పొరేటర్లు భేటీ అయి మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టే విషయంపై చర్చ జరిపారు. వారికి కలిసివచ్చే పార్టీలు, ఇతర పార్టీల కార్పొరేటర్ల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారట..ఓరుగల్లు మేయర్ పై హటాత్తుగా ఎందుకు అవిశ్వాసం ప్రవేశపెట్టాలని కసరత్తు చేస్తున్నారు..? ఆమెను మేయర్ పీఠంపై కూర్చోబెట్టిన బీఆర్ఎస్ పార్టే ఇప్పుడు ఆమెను గద్దె దింపేందుకు ఎందుకు కసరత్తు చేస్తుందనే అనుమానం కలుగుతుంది కదూ..? అవునూ బీఆర్ఎస్ పార్టే మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు ఉవ్విళ్ళూరుతోంద. ఆ పార్టీ నుండి గెలుపొంది గ్రేటర్ వరంగల్ మేయర్ పీఠం కైవసం చేసుకున్న గుండు సుధారాణి ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో మేయర్ పై ఆగ్రహంతో ఊగిపోతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు అవిశ్వాసం ప్రవేశ పెట్టేందుకు సిద్ధమైనట్లు చర్చ జరుగుతుంది. ఐతే ఎవరి బలమెంతా..? అవిశ్వాసం పెడితే తగ్గేదెవరూ..? నెగ్గేదేవరూ..? అనే చర్చ జరుగుతుంది. ఉచిఓఅలో మొత్తం 66 డివిజన్లు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కొత్త ? పాత కార్పొరేటర్లతో కలుపుకుని కాంగ్రెస్ సభ్యుల సంఖ్యా బలం 34కు చేరింది. 10మంది బీజేపీ, 22 మంది బీఆర్ఎస్ సభ్యులుగా కొనసాగుతున్నారు. అలాగే బీఆర్ఎస్ తరుపున నలుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు తెలిపితే మేయర్ కుర్చీకి ఎలాంటి ముప్పు ఉండదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు మేయర్ పై గుర్రుగా ఉన్నారు. ఆ ఎనిమిది మంది బీఆర్ఎస్ పార్టీ పెట్టే అవిశ్వాసానికి మద్దతు తెలిపితే మేయర్ కుర్చీకి గండం తప్పేలా లేదు. ఈ నేపథ్యంలోనే మేయర్‌ను గద్దె దించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఇవ్విళ్ళూరుతోంది. అయితే, సరిపడ సభ్యుల మద్దతు లేకుండా అవిశ్వాసం ప్రవేశపెడితే నెగ్గేదెవరూ..? అవిశ్వాసం వేగిపోతుందా..? లేదా కాంగ్రెస్ లోని ఒక వర్గం మద్దతుతో మేయర్ కుర్చీకి ఎసరు పెడతారా.? అనే చర్చ జరుగుతుంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com